క్లుప్తంగా

డీకే అరుణకు సన్మానం



మద్దూరు: పాలమూరు పార్లమెంట్ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా డీకే అరుణను పార్టీ ప్రకటించడంతో మద్దూరు, కొత్తపల్లి మండలాల బీజేపీ నాయకులు గురువారం మహబూబ్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో కలిసి సన్మానించారు. మీ గెలుపునకు కృషి చేస్తామని ఆమెకు సూచించారు. వారిలో మండల అధ్యక్షుడు శంకర్, సుధాకర్‌రెడ్డి, భవాని, పార్టీ నాయకులు చిరంజీవిరెడ్డి, రాఘవేందర్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్ ఉన్నారు.

ధన్వాద: పాలమూరు పార్లమెంట్ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా డీకే అరుణను పార్టీ ప్రకటించడంతో మండల బీజేపీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో డీకే అరుణను గెలిపించాలని మండల అధ్యక్షుడు మాకం సురేందర్ అన్నారు. కార్యక్రమంలో గోవర్దన్‌గౌడ్, రాంచంద్రయ్య, ఉదయభాను, శ్రీనివాస్‌గౌడ్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

30రోజుల ప్రణాళిక అమలు తప్పనిసరి



ఊట్కూర్: పాఠశాలలో 30రోజుల ప్రణాళికను తప్పనిసరిగా అమలు పరచాలని డీఆర్‌పీ శ్రీకాంత్ అన్నారు. గురువారం మండలంలోని కొల్లూర్, ఊట్కూర్ జీపీఎస్ పాఠశాలలను తనిఖీ చేశారు. పాఠశాలలో తరగతుల వారిగా సమీక్ష జరిపి సామర్థ్యాలను పరిశీలించారు. 30 రోజుల అమలుపై ఉపాధ్యాయులతో చర్చించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కృష్ణ, గోవర్ధన్, సునంద తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన



నారాయణపేట: చట్టం దృష్టిలో అందరూ సమానమేనని రాజ్యాంగం ప్రజలకు సమాన హక్కులు కల్పిస్తుందని జిల్లా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేశ్ అన్నారు. జిల్లా న్యాయ సేవా అధికా సంస్థ ఆధ్వర్యంలో గురువారం శిలాగార్డెన్ ఫంక్షన్ హాల్లో మహిళలు, పిల్లలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ మేరకు.. జిల్లా చీఫ్ లీగల్ అండ్‌సెషన్ కౌన్సిల్ అడ్వకేట్ లక్ష్మిపతిగౌడ్ మాట్లాడుతూ.. రాజ్యాంగం హక్కులు ప్రజలకు తెలియజేయాలని, ప్రతి ఒక్కరూ ఉచితంగా న్యాయం పొందాలన్నారు. ఈ సదస్సులో పీఎల్‌వీ హజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పురాతన బావి స్థల పరిశీలన



ఊట్కూర్: మండలంలోని మొగ్దుంపూర్ చౌరస్తాలోని పురాతన బావి స్థలాన్ని గురువారం డీఎస్పీ లింగయ్య పరిశీలించారు. ఉదయం విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో పురాతన బావి స్థలంలో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న డీఎస్పీ సంఘటన స్థలాన్ని పరిశీలించి స్థానికులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఫలితాలు సాధించాలి

నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్ జెడ్పీస్కూల్లో గురువారం రాత్రి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. జెడ్పీ సీఈఓ శైలజ, విద్యాశాఖ ఏఎంఓ విద్యాసాగర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పదోతరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో చక్కటి జీపీఏ సాధించాలని, లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. పదిలో వందశాతం ఫలితాలు సాధించి గ్రామానికి మంచిపేరు తేవాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీఈఓ బస్వరాజ్, కాంప్లెక్స్ హెచ్‌ఎం వేణుగోపాల్, బాలకిష్టప్ప, ఎస్‌ఓ శ్రీనివాస్, డీఎస్‌ఓ భానుప్రకాష్, టీచర్లు మధుసూదన్‌రావు, మాధవి, విజయ్, కృష్ణవేణి తదితరుపాల్గొన్నారు.

ఆరోపణలు తగవు

మక్తల్: రాష్ట్ర ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారధ మహారాజ్‌పై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదని ధర్మసమాజ్ పార్టీ గురువారం డిమాండ్ చేసింది. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తన వ్యక్తిగత రాజకీయాలను నుంచి తప్పుకోవాలన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీచేస్తున్న సందర్భంగా బహుజనులకు ద్రోహం చేస్తున్నారన్నారు. శివరాజ్, కర్రెబాల్‌రాజ్, మాలే మల్లికార్జున్, బాటరాజు పాల్గొన్నారు.



గుడెబల్లూర్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు



మద్దెల్‌బీడ్‌లో..

క్రమశిక్షణతో చదువుకోవాలి

● ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. మక్తల్ మండలం రుద్రసముద్రం ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, పాఠ్యాంశాలను బోధించారు. ఉపాధ్యాయ వృత్తిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకుసాగాలన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు. అసంపూర్తి పాఠశాల భవనాన్ని త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామేశ్వరరెడ్డి, ఆనంద్‌గౌడ్, శివరాంరెడ్డి పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : మండలంలోని శేర్నపల్లి ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కలెక్టర్‌గా నితిన్, డీఈఓగా సంతోష ఎంఈఓగా శ్రీధర్, హెచ్ఎంగాప్రవీణతోపాటు పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. టీఎల్ఎంను ఉపయోగించి చక్కటి విద్యాబోధన చేశారు. ప్రతిభ చూసిన విద్యార్థులకు ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు, గ్రామ పెద్దలు హాజరై బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్, టీచర్లు బాలాజీ, అరవింద్, బీమేశ్వరీ, అంజమ్మ పాల్గొన్నారు.



రుద్రసముద్రంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నర్వ: మండలంలోని సీపూర్, కల్వాల్ పాఠశాల విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. విద్యార్థులు డీఈఓ, ఎంఈఓ, హెచ్‌ఎంలుగా వ్యవహరించి తోటివారికి పాఠాలు బోధించారు. కార్యక్రమంలో కల్వాల్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ప్రసన్నకుమారి, సీపూర్ హెచ్‌ఎం ఉస్మాన్, ఉపాధ్యాయులు గీత, అనిత, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండల పరిధిలోని తంగిడి, కున్సి, గుడెబల్లూర్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు గురువారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటివారికి పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని మద్దెల్‌బీడ్ గ్రామ ప్రాథమికొన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి తమ ప్రతిభను చాటుకున్నారు. అలాగే బాపన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం పద్మావతి సమక్షంలో స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్‌ఎం పద్మావతి, గీత, సౌజన్య, శ్రీనివాస్‌లు అభినందించారు.



నర్వలో విద్యార్థులతో ఉపాధ్యాయులు



శేర్నపల్లిలో..

శాంతియుతంగా ఎన్నికలు జరగాలి

మరికల్: రాబోయే పార్లమెంట్ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ రాజేందర్‌రెడ్డి అన్నారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సీఐ రాజేందర్‌రెడ్డి, ఎస్ఐ మురళి ఆధ్వర్యంలో మండలంలోని అప్పంపల్లి, పెద్దచింతకుంట గ్రామాల్లో గురువారం కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు పెట్టకుండా ఎన్నికలు నిర్వహించుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు.



మరికల్‌లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



బీడీ కార్మికులతో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు

మరికల్: బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు అరుణ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో బీడీ కార్మికులతో ఆయన మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్‌తో పాటు ఇన్సూరెన్స్‌తోపాటు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికా బద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలి

కోస్గి: పదోతరగతి విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలని ముశ్రీఫా జెడ్పీఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం బాలకృష్ణ సూచించారు. ఈ మేరకు గురువారం పరీక్షల సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ పదోతరగతి విద్యార్థి జీవితానికి ప్రధాన ఘట్టమని, పూర్తి చేసుకుంటేనే ఇంటర్ స్థాయిలో తన జీవితాన్ని తనకు అనువైన రంగంలోకి మార్చుకొని ఉన్నతస్థాయికి చేరుకోవడానికి దోహదపడుతుందన్నారు. పలువురు ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టులో అధిక మార్కుల సాధన కోసం చదవాల్సిన విధానం తదితర అంశాలను సమగ్రంగా వివరించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షల హాల్‌టికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



హాల్ టికెట్లు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం బాలకృష్ణ

ముగిసిన ఇంటర్ పరీక్షలు



మాగనూర్‌లో పరీక్షలు రాసి బయటకు వస్తున్న విద్యార్థినులు



ధన్వాదలో..

మాగనూర్: మండలంలోని ఇంటర్ వార్షిక పరీక్షలు గత నెల 28న ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలతో ముగిశాయి. బుధవారం మొదటి సంవత్సరం పరీక్షలు పూర్తికాగా, గురువారం ద్వితీయ సంవత్సరం పరీక్షలు ముగిశాయి. మొత్తం 170 మంది విద్యార్థులకు గాను 166మంది హాజరు కాగా నలుగురు గైర్హజరయ్యారు.

ధన్వాద: మండల కేంద్రంలోని గతనెల 28న ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలతో ముగిశాయి. చివరి పరీక్ష రాసిన విద్యార్థులు సంతోషంగా ఇంటికి వెళ్లారు.

ఉత్సాహంగా మాక్ ఎన్నికలు

నారాయణపేట రూరల్: ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు పట్టణంలోని శ్రీ హంస వాహిని ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మాక్ ఎలక్షన్స్ ఉత్సాహంగా కొనసాగాయి. 12మంది నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో ఆరుగురు విత్‌డ్రా చేసుకున్నారు. మరో ఇద్దరి పత్రాలు తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన నలుగురు ఉదయ్, రవి, జ్యోతి, హారికలకు గుర్తులు కేటాయించగా వారు తరగతుల వారిగా ప్రచారం చేసి ఓటును అభ్యర్థించారు. అనంతరం పోలింగ్ పోలింగ్ బూత్‌లను ఏర్పాటుచేసి ఎన్నికలు నిర్వహించారు. 119 ఓట్లు పోలవ్వగా వాటిని ఆరు రౌండ్లలో లెక్కించారు. ఈ క్రమంలో ఉదయ్ (బైరంకొండ)పై రవికుమార్ (వత్తుగుండ్ల) 19ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన సుజాత ఆయనకు నియామకపత్రం అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజేష్‌కుమార్, యాజమన్య సభ్యులు సంతోష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ అభ్యర్థి

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మాగనూర్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు గురువారం ఉదయం పట్టుకున్నారు. స్థానిక ఎస్ఐ ఎండీ అబ్దుల్ ఖాదర్ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని వర్కూర్ పెద్ద వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి తనిఖీలు నిర్వహించగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో వాటిని పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైన అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.



సీఎం రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం



నారాయణపేటలో చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న లింగాయత్‌లు

నారాయణపేట రూరల్: లింగాయత్‌లకు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం స్థానిక శివలింగేశ్వరస్వామి ఆలయంలో సీఎం రేవంత్, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ మేరకు.. ఆ సంఘం జిల్లా ఇన్‌చార్జి కొండ వీరన్న, శివకుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆవుటి రవికుమార్, గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్, శంకర్ బాబు, గందెరవికాంత్, మంగళ్లి సచిన్, రాజేష్, సురేష్ పాల్గొన్నారు.

దామరగిద్ద: వీరశైవ లింగాయత్ లింగబలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై గురువారం మండలంలోని సీఎం రేవంత్, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈమేరకు నాయకులు శివకుమార్, మహేష్‌కుమార్, శరణప్ప మాట్లాడుతూ.. లింగ బలిజ కులాల్లో పేదమధ్య తరగతి కుటుంబాలున్నాయని గుర్తించి వారి ఆర్థిక అభివృద్ధికి సబ్సిడీ రుణాలు అందించేందుకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే సీఎం రేవంత్ ఆర్యవైశ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై ఆర్యవైశ్య సంఘం జిల్లా కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌శెట్టి గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య ఓసీ క్యాటగిరిలో ఉన్న ఎంతమంది పేద మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా వెనకబడి ఉన్నారని సీఎం గుర్తించడంపై సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశాడు



దామరగిద్దలో..

ధన్వాద: వీరశైవ లింగాయత్ లింగబలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపైగురువారం మండల కేంద్రంలోని సీఎం రేవంత్, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, శివకుమార్, లక్ష్మయ్యగౌడ్, శివరాములు, అచ్చిబాబు, కృష్ణా, నవీన్, నర్సింహులు నాయుడు, బాలయ్య, బాల్‌రాజు, పాపన్న, కుర్మయ్య, పూజారి నర్సింహులు, సురేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మరికల్: నర్వ మండలం లంకాల గ్రామానికి చెందిన కుర్వ నర్సింహులు అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. గురువారం బాధిత కుటుంబ సభ్యులను కలిసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రూ. 10 వేల ఆర్థిక సాయం చేశారు. టిప్పర్ ఢీకొన్న ఘటనపై పోలీసులతో అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులను అన్నివిధాల ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో వేగం పెంచాలి

అమరచింత: గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలని ఎంపీడీఓ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని మిట్ట నందిమళ్ల, చింతరెడ్డిపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈమేరకు ఆయా గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ జంగల్ కటింగ్‌లతో పాటు సాగునీటి కాల్వల్లో పెరిగిన జమ్మును తొలగింపు, చెరువుల్లో పూడికతీత పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

ఘనంగా శంకరానంద మహాస్వామి రథోత్సవం

కృష్ణా: మండల పరిధిలోని హిందుపూర్‌లో శ్రీ శంకరానంద మహాస్వామి ఉత్సవాల్లో భాగంగా గురువారం వేద మంత్రాలతో రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మఠం పీఠాధిపతి శ్రీ సోపననాథ మహాస్వామి భక్తులకు తమ భక్తి సందేశాలను అందించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎంపీపీ పూర్ణిమ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

వృథాగా విద్యుత్

మాగనూర్: మండలంలోని పలు గ్రామాల్లో పట్టపగలు విద్యుత్ దీపాలు వెలుగులను విరజిమ్ముతున్నాయి. నిరంతరాయంగా బల్బులు వెలగడంతో విద్యుత్ వృథావుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వడ్వాట్, అమ్మపల్లి, గజ్జరందొడ్డి, మందిపల్లి, నెరడగండొడ్డి, కొత్తపల్లి, వర్కూర్, నేరడగం, మాగనూర్ తదితర గ్రామాల్లోని పలు కాలనీల్లో 24గంటల పాటు విద్యుత్ దీపాలు వెలుగుతున్నా సంబంధిత అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సాయంత్రం వేళల్లో వీధిదీపాలను ఆన్‌చేసి ఉదయం వేళల్లో బంద్ చేయాల్సి ఉన్నప్పటికీ, ఆ దిశగా అధికారులు, విద్యుత్ అధికారులు కానీ చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి విద్యుత్ వృథాను అరికట్టాలన్నారు.



విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

కోస్గి: మండల పరిధిలోని సర్జఖాన్‌పేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన సామాగ్రిని ఉచితంగా అందజేశారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఉమా మహేశ్వర్‌రెడ్డి తన తండ్రి నర్సిరెడ్డి స్మారకార్థం తన సొంత ఖర్చులతో కొనుగోలుచేసి సామగ్రి అందజేశారు. ఇదే క్రమంలో పాఠశాలలోని విద్యార్థులకు ఉదయంపూట సొంత ఖర్చులతో అల్పాహారం అందించిన దాత బందెమ్మను పాఠశాల తరుపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరీష్‌గౌడ్, ఎంపీటీసీ నర్సింహులు, చంద్రశేఖర్, నోడల్ విద్యాధికారి శంకర్, హెచ్‌ఎం కృష్ణమూర్తి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం స్థానిక దాతల సాయంతో ఉపాధ్యాయులు స్కూల్ బ్యాగ్స్‌ను పంపిణీ చేశారు. ఈ మేరకు.. హెచ్‌ఎం నాగరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అలాగే హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 6,7,8 తరగతులకు చెందిన విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు నారాయణభట్, సచిన్ భట్, శ్రీకాంతచారి, ఉపాధ్యాయులు షాహీన్, రేణుక, రంగరావు, గోపాల్ పాల్గొన్నారు.



కృష్ణాలో విద్యార్థులకు బ్యాగ్స్ పంపిణీ చేస్తున్న దాతలు

మద్దూరు: శ్రీ నారాయణ జ్యువెలర్స్ వారు రెనివట్ల ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను గురువారం అందజేశారు. జ్యువెలర్స్ అధినేత తండ్రి గడ్డమీది పెద్ద తిప్పన్న అందజేశారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. పట్టుదలతో చదివి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పాషా, గ్రామస్తులు బుగ్గప్ప, యాసీన్, ఉపాధ్యాయులు విజయశాంతి, అనంతయ్య, యశ్వంత్, బాలకృష్ణ, రాజేష్, రాఘవేందర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలోని జెడ్పీ పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పాలుట్ల బాల్‌రాజ్ శెట్టి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో కట్టసురేష్, పోగ్రామం కో- ఆర్డినేటర్ శ్రీనివాస్, ప్రసన్న, కిరణ్, హరికృష్ణ, అనిల్‌గౌడ్, అరుణ పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని కన్మనూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు దాతలు ప్యాడ్లు, పెన్నులు, అందజేశారు. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో అప్పంపల్లికి చెందిన దాత విజయ్‌కుమార్‌రెడ్డి 57మంది విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లు, ఇతర సామగ్రి అందజేశారు. అలాగే కన్మనూర్‌కు చెందిన అరుణ్‌కుమార్‌రెడ్డి పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మి, మాజీ విద్యాకమిటీ చైర్మన్ నర్సింహులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



మరికల్‌లో..



మద్దూర్‌లో..



కోస్గిలో దాతను సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం